

కొత్త సంవత్సరం ప్రజలు ఆనందంగా ఉండాలి

» కలెక్టర్ కృతికాశుక్లా

కాకినాడ సిటీ, డిసెంబరు 31: కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ కృతికాశుక్లా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సరికొత్త లక్ష్యాలు, విజయాలతో ప్రజల జీవితాల్లో మార్పులు రావాలని, ప్రతికుటుంబం ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. అన్నిరంగాల్లో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, ఆ దిశగా ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కృషి చేసేందుకు అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

నేడు జిల్లాస్థాయి 'స్పందన' రద్దు

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జనవరి 1న సోమవారం రద్దు చేసినట్లు కలెక్టర్ కృతికాశుక్లా తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు గమనించాలన్నారు.

'కొత్త' సందడి!



కాకినాడ హెలికాన్ టైమ్స్ క్లబ్ ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలకు హాజరైన యువత

» కొత్త సంవత్సరానికి ఉత్సాహంగా ప్రజల స్వాగతం

» జిల్లావ్యాప్తంగా వేడుకలు

కాకినాడ సిటీ, డిసెంబరు 31: కొత్త ఏడాదికి సరికొత్త ఉత్సాహంతో ప్రజలు స్వాగతం పలికారు. అందరూ బాగుండాలని, అందరి ఆశలు నెరవేరాలని ఆశిస్తూ ఆహ్వానం పలికారు. ఇది ఎన్నికల ఏడాది కావడంతో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందనే ఆశతో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల గడిచినా అభివృద్ధి లేకపోవడం, ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు చాలావరకు సక్రమంగా నెరవేరకపోవడంతో వివిధ వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఈ నూతన సంవత్సరంలో నూతనోత్తేజంతో కొత్త ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని విశ్వసిస్తున్నారు. కాకినాడ నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా అన్ని చోట్ల అర్ధరాత్రి వరకు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి. యువత కేరింతలతో, కేక్ కటింగ్‌లతో న్యూఇయర్‌కు స్వాగతం పలికారు.

ఈ నూతన సంవత్సరం నిత్య ఉషోదయమై వెలగాలి - ఆశలు... ఆకాంక్షలతో నవ్య పథంలో మనమంతా నడవాలి

Happy New Year

January 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

February 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29		

March 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30
31						

April 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30				

May 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

June 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29
30						

July 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

August 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

September 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

October 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

November 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

December 2024

Su	Mo	Tu	We	Th	Fr	Sa
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

అమృత్ భారత్ రైలుకు స్వాగతం



సామర్లకోటలో రైలుకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

- సామర్లకోట, రాజమహేంద్రవరంలో ఆగిన రైలు
- లోకో పైలట్‌లకు సత్కారం

సామర్లకోట, డిసెంబరు 31: పశ్చిమబంగాలోని మాల్డా టౌన్ నుంచి బెంగళూరు వెళ్లే అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం ట్రైయల్ రన్‌లో భాగంగా వివిధ స్టేషన్లలో ఆగింది. రాజమహేంద్రవరం, సామర్లకోట, తుని స్టేషన్లలో ఆదివారం రైలుకు పలువురు నాయకులు, అధికారులు స్వాగతం పలికారు. సామర్లకోటలో పలువురు బీజేపీ నాయకులు, రైల్వే అధికారుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో లోకో పైలట్‌లకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సామర్లకోట నుంచి రైలు రాజమండ్రి వైపునకు వెళ్లేందుకు పచ్చ జెండాలు ఊపడంతో అమృత్‌భారత్ రైలు సామర్లకోట నుంచి బయలుదేరి వెళ్లింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యులు యార్లగడ్డ దశరథ రామారావు, రావుల మాధవరావు, యెనిమిరెడ్డి మాలకొండయ్య పైడా వెంకటనారాయణ, సుంకవిల్లి బాపిరాజు, తుమ్మల పద్మజ, రైల్వే అధికారులు శివప్రసాద్, రవికాంత్, సంతోష్‌కుమార్, రామకృష్ణ, లోవరాజు, కెవీవీ రావు, వర్మ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

రాజమహేంద్రవరంలో ఘన స్వాగతం

రాజమహేంద్రవరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మాల్డా నుంచి బెంగళూరు వరకూ నూతనంగా వేసిన 'అమృత్ భారత్' సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు రాజమండ్రి రైల్వే స్టేషన్‌కు ఆదివారం సాయంత్రం 6.10 గంటలకు చేరుకుంది. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, ఎంపీ భరత్‌రామ్, రైల్వే అధికారులు స్వాగతం పలికారు. విజయవాడ స్కూలు విద్యార్థులు తయారు చేసిన అమృత్ భారత్ రైలు నమూనా, రైల్వే స్కౌట్ విద్యార్థులు జాతీయ పతాకాలతో ఆకట్టుకున్నారు. రైలు లోపల, బయటా ఆకర్షణీయమైన రంగులు వేశారు. స్లీపర్ బోగీల్లోని టాయిలెట్లలో ఏసీ బోగీల్లో మాదిరి ఏర్పాట్లు చేశారు. ఫైర్ అలార్మింగ్ వంటివి ఉన్నాయి. పుష్ పుల్ టెక్నాలజీతో 6వేల హెచ్‌పీ సామర్థ్యం కలిగిన రెండు వ్యాప్-5 అత్యాధునిక ఇంజన్లు, స్లీపర్, జనరల్ తరగతి బోగీలతో గంటకు గరిష్ఠంగా 130 కిలోమీటర్ల స్పీడుతో అమృత్ భారత్ పరుగులు పెడుతుంది. ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సైదయ్య, జీఆర్పీ సీఐ విజయ్ శంకర్, టూటౌన్ సీఐ గణేశ్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కురగంటి సతీశ్, బొమ్ముల దత్తు, హారిక, యానాపు ఏసు, ఇన్‌చార్జి ఎస్ఎస్ శ్రీనివాస్, సీటీఐ చంద్రమౌళి, సీసీఐ కళ్యాణ్, ఏడీఈఎన్ గణేషన్, ఐవోడబ్ల్యు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి అమృత్ భారత్ రైలు రాకపోకలు

సామర్లకోట, డిసెంబరు 31: పశ్చిమబంగాలోని మాల్డా టౌన్-ఎస్ఎంవీటీ బెంగళూరు మధ్య నూతనంగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ జనవరి 7 నుంచి రాకపోకలు ప్రారంభించనుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ, గుంతకల్ రైల్వే డివిజన్ల పరిధిలో 11 ప్రధాన రైల్వే స్టేషన్లలో ఆగనుంది. సామర్లకోట, తుని రైల్వే స్టేషన్లతో పాటు రాజమండ్రి స్టేషన్ కూడా వాటిలో ఉంది. అలాగే ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వేస్టేషన్లలో ఆగుతుంది. ఈ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు మాల్డా టౌన్ నుంచి ప్రతి ఆదివారం, బెంగళూరు నుంచి ప్రతి మంగళవారం ప్రయాణిస్తుంది. వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలుగా అత్యంత వేగవంతమైన, అనుకూలమైన, అత్యంత సౌకర్యవంతమైన ప్రయాణ రైలుగా రైల్వే ఉన్న తాధికారులు తెలిపారు. ఇది పూర్తిగా నాన్-ఏసీ రైలు. స్లీపర్ కోచ్‌లు, జనరల్ కోచ్‌లు ఉంటాయి. 13434 నంబరు గల మాల్డా టౌన్- ఎస్ఎంవీటీ బెంగళూరు రైలు మాల్డా టౌన్ నుంచి ఆదివారం ఉదయం 8.50 నిమిషాలకు బయలుదేరనుంది. ఈ రైలు తుని రైల్వే స్టేషన్‌కు సోమవారం ఉదయం 7.19కి చేరుకుని 7.20కి బయలుదేరుతుంది. సామర్లకోట స్టేషన్‌కు 7.54కి చేరుకుని తిరిగి 7.55కి బయలుదేరుతుంది. రాజమండ్రి స్టేషన్‌కు 8.34కు చేరుకుని తిరిగి 8.36కి చేరుతుంది. బెంగళూరుకు మంగళవారం తెల్లవారుజామున 3 గంటలకు వెళుతుంది. రైలు నంబరు 13433 ఎస్ఎంవీటీ బెంగళూరు-మాల్డా టౌన్ మధ్య ప్రతీ మంగళవారం మధ్యాహ్నం 1.50కి బయలుదేరుతుంది. బుధవారం తెల్లవారుజామున 4.18కి రాజమండ్రి చేరుకుని తిరిగి 4.20కి బయలుదేరుతుంది. సామర్లకోటకు ఉదయం 5.04 కి చేరుకుని తిరిగి 5.05 కి బయలు దేరుతుంది. తుని స్టేషన్‌కు ఉదయం 5.59కి చేరుకుని తిరిగి 6.00 బయలుదేరుతుంది. మాల్డా టౌన్‌కు గురువారం ఉదయం 11 గంటలకు చేరుతుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 9న మంగళవారం మధ్యాహ్నం 1.50కి బయలుదేరుతుంది.

ఉత్సాహంగా ఎడ్ల పందేలు



రంగంపేట, డిసెంబరు 31: తెలుగు సాంస్కృతిక వైభవానికి ఎడ్ల పందేలు చిహ్నమని, ఇటువంటి పోటీలను ప్రోత్సహించాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు. రంగంపేట మండలం వడిశలేరులో ఆదివారం గన్ని భాస్కరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎడ్ల పరుగు పోటీలనేవి మేలుజాతి పశువులను సంరక్షించడానికి మన పూర్వీకులు నుంచి వస్తున్న ఒక సంప్రదాయ పోటీలని తెలిపారు. 1600 మీటర్ల దూరం పరుగు పోటీల్లో సీనియర్ విభాగంలో గుమ్మిలేరుకు చెందిన కోరా శృతిచౌదరి(ప్రథమ), గొల్లప్రోలుకి చెందిన నిమ్మకాయల నూకరాజు, గుమ్మిలేరుకు చెం దిన కోరా శృతిచౌదరి (ద్వితీయ), అనకాపల్లి జిల్లా నరసయ్యపేటకు చెందిన ముమ్మిన శివతేజ ఎడ్ల జతలు (తృతీయ) స్థానాల్లో నిలిచాయి. జూనియర్ విభాగంలో మండపేటకు చెందిన వేగుళ్ల రామస్వామి(ప్రథమ), కొవ్వాడకు చెందిన మట్టా నవనీత్ శ్రీమణికంఠ(ద్వితీయ), వన్నెపూడికి చెందిన బవిరిశెట్టి మణి ఎడ్ల జతలు (తృతీయ) స్థానాల్లో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా బహుమతి ప్రదానం చేశారు. సీనియర్ విభాగంలో ప్రథమ విజేతలకు బుల్లెట్ బైక్‌ను, మిగిలిన స్థానాల్లో నిలిచిన వారికి ఎలక్ట్రిక్ బైక్‌లను బహూకరించారు. ముఖ్య అతిథులను భాస్కరరావు సత్కరించారు. రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఓఎన్‌జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమిత్‌నారాయణ్, జనసేన నాయకుడు బత్తుల బలరామకృష్ణ, కె.బ్రహ్మాజీ, కొల్లాటి ఇజ్రా యిల్, బుల్లి వీర్రాజు పాల్గొన్నారు.



విజేతకు బుల్లెట్ బండి బహూకరణ

నేడు జనసేన ఆత్మీయ సమావేశం

జగ్గంపేట, డిసెంబరు31: జనసేన పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావే శం సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తు న్నట్టు ఇన్‌ఛార్జి పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. ఈ సమా వేశంలో పార్టీ అభివృద్ధిపై చర్చిస్తామన్నారు.

తెలుగు మహాసభల ఏర్పాట్లు పరిశీలన

రాజానగరం, డిసెంబరు 31: గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5వ తేదీ నుంచి జరగనున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లను రాజమహేంద్రవరం డీఎస్పీ డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్, ప్రత్యేక విభాగం డీఎస్పీ రామవర్మ ఆదివారం పరిశీలించారు. అనంతరం చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకుడు కేవీవీ సత్యనారాయణరాజుతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4 నుంచి 8వ తేదీ వరకూ చతుర్వేద మహాయాగంతోపాటు శ్రీవారి వైభవోత్సవం నిర్వహిస్తామన్నారు. చైతన్య విద్యాసంస్థలు, ఆంధ్ర సారస్వత పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 5నుంచి 7వ తేదీ వరకూ అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. కార్యక్రమాలకు ఐదు రాష్ట్రాల గవర్నర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, పీఠాధిపతులు ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని చెప్పారు. రాజానగరం సీఐ పి.కాశీవిశ్వనాథ్, గైట్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్‌వీవీఎస్‌ఎన్ మూర్తి పాల్గొన్నారు.

తలుపులమ్మ లోవలో భక్తుల కిటకిట

తుని రూరల్, డిసెంబరు 31: ప్రముఖ పుణ్యక్షేత్రం లోవ దేవస్థానానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులు ప్రత్యేక క్యూలైన్‌లో బారులు తీరారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించడంతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ఆలయ ప్రాంగణంలో గల వసతి గదుల్లో వంటావార్పులు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో టి.విశ్వనాథరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వాడపల్లి ఆలయానికి డీసీ హోదా

ఆత్రేయపురం, డిసెంబరు 31: ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలంగా భక్తుల ప్రగాఢ విశ్వాసం. కోరిన కొర్కెలు తీర్చే కలియుగ దైవంగా బాసిల్లుతున్న శ్రీవారు ఉభయరాష్ట్రాలలో ఖ్యాతిని ఆర్జించారు. కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి డిప్యూటీ కమిషనర్ హోదా దక్కింది. రాష్ట్ర కేబినెట్ తీర్మానం మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు దేవదాయశాఖ కమిషనర్ వాడపల్లి వెంకన్న ఆలయానికి డీసీ హోదాను ఇస్తూ ఈ నెల 29న ఉత్తర్వులు జారీ చేశారు. స్వామివారి వార్షిక ఆదాయం రూ.13 కోట్లకు చేరడంతో ఈ హోదా దక్కింది. దేవదాయశాఖ డీసీ హోదాలో పాలన సాగనుంది. భక్తుల సౌకర్యాల కల్పనకు స్వయంగా నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుంది. పరిపాలన సౌలభ్యం సులభతరం కానుంది. త్వరలోనే ప్రభుత్వ డిప్యూటీ కమిషనర్‌ను నియమించనుంది.

గొల్లప్రోలు ఎస్ఐగా బాలాజీ

గొల్లప్రోలు, డిసెంబరు 31: గొల్లప్రోలు ఎస్ఐగా ఏ.బాలాజీ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన వీఆర్‌లో ఉండగా ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన వినయప్రతాప్ వీఆర్‌కు వెళ్లారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని ఎస్ఐ బాలాజీ తెలిపారు.

పేదలకు వస్త్రదానం

కాకినాడసిటీ, డిసెంబరు 31: జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ గాయత్రినగర్‌కాలనీలో క్రైస్తవ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రెవరెండ్ ఎంపీపీ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగింది.

పలు రైళ్లు రద్దు

సామర్లకోట, డిసెంబరు 31: విజయవాడ సమీపాన రైలు ట్రాక్‌పై రోలింగ్ కారిడార్ బ్లాక్ ప్రోగ్రాం, పలు భద్రతా ఏర్పాట్లలో భాగంగా జనవరి 1 నుంచి ఈ సెక్షన్‌లో ఉదయ్, సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లతో పలు రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే సీనియర్ ఏటీఎం చార్జి ఏ.సురేష్‌రెడ్డి రైల్వే అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. 17239 నంబరు గల గుం టూరు-విశాఖపట్నం మధ్య రాకపోకలు సాగించే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ జనవరి 1 నుంచి జనవరి 14 వరకూ రద్దు చేశారు. 17240 నంబరుగల విశాఖపట్నం- గుంటూరు మధ్య రాక పోకలు సాగించే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 1 నుంచి 15 వరకూ రద్దు చేశారు. 22701 నంబరు గల విశాఖ-విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రైలు జనవరి 1,2,3,5,6,8,9,10,12,13 తేదీలలో రద్దు చేశారు. 22702 నంబరుగల విజయవాడ-విశాఖమధ్య రాకపోకలు సాగించే ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌రైలు జనవరి 1,2,3,5,6,8,9,10,12,13లో రద్దు చేశారు.

హైకోర్టు న్యాయమూర్తి పూజలు

అన్నవరం, డిసెంబరు 31: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావు కుటుంబసభ్యులతో స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పీఆర్వో డీవీఎస్ కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు అందించగా అధికారులు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఏపీఆ ర్వో ఎం.గణపతిరావు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాస్కరప్రసాద్ ఉన్నారు.

యూనివర్శిటీ హ్యాండ్ బాల్ విజేత డీఆర్‌కే రెడ్డి కళాశాల

పెదపూడి, డిసెంబరు 31: ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఇంటర్ కాలేజీ హ్యాండ్ బాల్ విజేతగా జీ.మామిడాడ డీఆర్‌కే రెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టు ప్రథమ స్థానం సాధించింది. జీ.మామిడాడ డీఆర్‌కే రెడ్డి కళాశాలలో జరిగిన టోర్నీ ఎంపికలలో యూ నివర్శిటీ పరిధిలో ఎనిమిది కళాశాలలకు చెందిన మహిళా జట్లు పాల్గొన్నాయని యూనివర్శిటీ ఇంటర్ కాలేజీ అబ్జర్వర్ వర్మ తెలిపారు.

అంగన్‌వాడీలకు అండగా టీడీపీ

- మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, డిసెంబరు 31: న్యాయమైన కోర్కెలు సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుం దని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం తహసీల్దారు కార్యాలయం వద్ద నిరాహారదీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు ఆదివారం ఆయన మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, మండలశాఖ అధ్యక్షులు రెడ్డెం భాస్కరరావు, సకుమళ్ల గంగాధర్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బర్ల అప్పారావు, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు నల్లా శ్రీను, అడ్డగర్ల శివ పాల్గొన్నారు.

ఆటా పాటలతో అంగన్‌వాడీల నిరసన

పెద్దాపురం: స్థానిక మున్సిపల్ జంక్షన్‌వద్ద ఆదివారం ఆటా పాటలతో తమ నిరసనను తెలిపారు. అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. ప్రాజెక్టు కార్యదర్శి బేబీ, పద్మ, సావిత్రి, స్నేహకుమారి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

తాళ్లరేవు: ఆదివారం సెలవురోజు అయినప్పటికీ తాళ్లరేవులో అంగన్వాడీలు రిలేనిరాహారదీక్షలు కొనసాగించారు. 20వ రోజులుగా అంగన్వాడీలు సమ్మెచేస్తున్నా ప్రభుత్వం తీరు మారడంలేదని సీపీఎం మండల కార్యదర్శి టేకుమూడి ఈశ్వరరావు విమర్శించారు.

తుని రూరల్: తుని అర్బన్, రూరల్ అంగన్‌వాడీలు, హెల్పర్లు సీఐటీయూ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంవద్ద ఆందోళన చేపట్టారు.

వైసీపీని ఓడించాలి

జగ్గంపేట,డిసెంబరు31: ప్రజలను నమ్మించి మోసం చేసిన వైసీపీని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు పిలుపునిచ్చారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైసీపీ హయాంలో అన్నివ్యవస్థలు నాశనమయ్యాయన్నారు. కొండబాబు, రమేష్, గంగ, వీరబాబు పాల్గొన్నారు.

సీఎం జగన్ సభ విజయవంతానికి కృషి చేయాలి

సర్పవరం జంక్షన్, డిసెంబరు 31: జనవరి 3న కాకినాడలో జరిగే సీఎం జగన్ సభ విజయవంతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కాకినాడరూరల్ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు కోరారు. ఆదివారం వైద్యనగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో కాకినాడ రూరల్, కరప ఎంపీపీలు, జడ్పీటీసీలు గోపిశెట్టి పద్మజబాబ్జి, పెంకే శ్రీలక్ష్మీ, నురుకుర్తి రామకృష్ణ, యాళ్ల సుబ్బారావు,సివిల్ సప్లయిస్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్ ఫౌండేషన్ అన్నదానం

కాకినాడ సిటీ, డిసెంబరు 31: నారా లోకేశ్ యువజన ఫౌండేషన్, ఎన్టీఆర్ జనార్థన్ క్యారేజ్ ఆధ్వర్యంలో ఆదివారం పేదలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాంవర్మ సారథ్యంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పులి పద్మకుమారి హాజరయ్యారు.

ఎంఎస్ఎన్ నాచోరే నృత్య పోటీలు

కాకినాడ సిటీ, డిసెంబరు 31: కాకినాడ అశోక్‌నగర్ ఎంఎస్ఎన్ స్కూల్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎన్ నాచోరే నృత్య పోటీలు అదుర్స్ అనిపించాయి. పాఠశాల డైరెక్టర్ మతుకుమిల్లి శ్రీవిజయ్ ఆధ్వర్యంలో సూర్యకళామందిరంలో ఆదివారం పోటీలు జరిగాయి. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

నూతన సంవత్సర వేడుకలకు దూరం: కొండబాబు

కాకినాడ సిటీ, డిసెంబరు 31: నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వెల్లడించారు. అందువల్ల టీడీపీ కుటుంబసభ్యులు పెద్దమనసుతో అర్థంచేసుకుంటారని ఆశిస్తున్నాన న్నారు.

ఎమ్మెల్యే చినరాజప్ప స్వగృహంలో వేడుకలు

సామర్లకోట, డిసెంబరు31: నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప స్వగృహంలో సోమవారం మధ్యాహ్నం వరకూ అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

అంబేడ్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

కార్పొరేషన్(కాకినాడ), డిసెంబరు31: అంబేడ్కర్ పేరిట ఇంజనీర్ పిల్లి రామారావు రూపొందించిన నూతన క్యాలెండర్‌ను పాతబస్టాండ్ అంబేడ్కర్ భవనంలో ఆవిష్కరించారు. ఆర్పీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ట వరప్రసాద్ హాజరయ్యారు. ఇంజనీర్ పిల్లి రామారావు, ప్ర సాద్‌బాబు, ఇందిర, రిటైర్డ్ తహశీల్థార్ జాన్సన్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెకు సంఘీభావం

కార్పొరేషన్(కాకినాడ), డిసెంబరు 31: మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంఘీభావంగా నగరపాలక సంస్థ క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) వాహన డ్రైవర్లు జగన్నాథపురం వాహనయార్డ్ వద్ద కాసేపు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర అధ్యక్షుడు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ చేస్తామన్నారు.

న్యూ ఇయర్ ఈవెంట్‌లో నిబంధనల బేఖాతరు

- యథేచ్ఛగా మద్యం పంపిణీ చేశారని ఆరోపణలు

గొల్లప్రోలు రూరల్, డిసెంబరు 31: నిబంధనల ప్రకారమే కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అవి అమలు కావడం లేదు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు బైపాస్ వై.జంక్షన్‌కు చేర్చి ఒక ప్రైవేట్ ఫారమ్‌లో ఏర్పాటు చేసిన న్యూఇయర్ ఈవెంట్‌లో నిబంధనలకు నీళ్లు వదిలారు. రూ.1500 నుంచి రూ.75వేల వరకూ టిక్కెట్ల రేట్లు నిర్ణయించి మరీ విక్రయాలు సాగించారు. ఇందులో కొన్ని కేటగిరీలకు అన్‌లిమిటెడ్ మద్యం సరఫరా చేస్తామని ప్రచారం సాగించారు. ఈవెంట్‌కు వచ్చిన వారికి యథేచ్ఛగా మద్యం పంపిణీ చేశారని పలువురు చెప్తున్నారు. జాతీయ రహదారికి చేర్చి ఈవెంట్‌కు అనుమతి ఇవ్వడం గమనార్హం. ఇంత బహిరంగంగా మద్యం పంపిణీ చేస్తామని సోషల్ మీడియా ద్వారా ప్రచారం సాగించినా పోలీసు, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల నిరసన

పెద్దాపురం, డిసెంబరు 31: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉద్యోగాలను క్రమ బద్ధీకరించడంతోపాటు పలు డిమాండ్లతో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారానికి ఆరవ రోజుకు చేరుకుంది. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీ యూ) ఆధ్వర్యంలో చేపట్టిన ఈసమ్మె కార్యక్రమంలో కార్మికులు ప్రభుత్వంపై అసహనాన్ని వెళ్లగక్కారు. మున్సిపల్ కార్మిక సంఘ నాయకుడు శివకోటి అప్పారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు చెప్పి నా ప్రభుత్వం హామీలను అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. వర్రే గిరిబాబు, భూపతి శ్రీను, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

సత్తెమ్మ జాతర మహోత్సవాలకు అంకురార్పణ

పెద్దాపురం, డిసెంబరు 31: పెద్దాపురం నుంచి జగ్గంపేట వెళ్లే ప్రధాన రహదారిలోఉన్న సత్తెమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆదివారం గరగలు, ఉయ్యాల తాళ్ల ఉత్సవాలను నిర్వహించారు. మేళతాళాలు మంగళ వాయి ద్యాల నడుమ గరగలను ఊరేగింపు నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ ఆసాదులు పప్పల నాగరాజు, పెద్ద పాల్గొన్నారు.

'రియల్ హీరో ఆర్.నారాయణమూర్తి'

రౌతులపూడి, డిసెంబరు 31: సినీనటుడు, దర్శక నిర్మాత ఆర్. నారాయణమూర్తి రియల్ హీరో అని సమాజ సేవకుడు రెడ్డి బుల్లబ్బాయి అన్నారు. రౌతులపూడిలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద నారాయణ మూర్తి పుట్టినరోజు వేడుకలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. సినిమాలోనే కాకుండా బయట ప్రపంచంలోనూ పేదల కోసం సేవ చేస్తున్న వ్యక్తి నారాయణమూర్తి అని బుల్లబ్బాయి అన్నారు.

ధర్మవరంలో మూడెకరాల వరికుప్ప దగ్ధం

- రూ.2లక్షలు ఆస్తినష్టం

ప్రత్తిపాడు, డిసెంబరు 31: ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆదివారం 3ఎకరాల వరికుప్ప దగ్ధమైంది. పొలాల్లోని ఉన్న ఈ వరికుప్పకు ప్రమాదవశాత్తూ మంటలు వ్యాపించడంతో మంటలు ఆర్పే పరిస్థితి లేక ప్రత్తిపాడు అగ్నిమాపక శకటం పొలాల వద్దకు వచ్చి వెనుదిరిగి వెళ్లిపోయింది. దీంతో 100కాటాల ధాన్యం అయ్యే వరికుప్ప కాలిబూడిదైంది. దొడ్డిపట్ల నాగభూషణంకు చెందిన ఈ వరికుప్ప పూర్తిగా కళ్లముందే దగ్ధం కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి

మూలపేట(కొత్తపల్లి) డిసెంబరు31: కేఎస్‌ఈజెడ్‌లో అరబిందో ఫార్మాఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న మహిళా నైపుణ్యాభివృద్ధి, ప్రతిభా కేంద్రాల్లో శిక్షణ పూర్తిచేసుకున్న గ్రామీణ యువత నగర యువతతోపాటు పోటీపడి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని కొత్తపల్లి జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్ అన్నారు. మూలపేట ప్రతిభా కేంద్రంలో వృత్తి నైపుణ్యాలపై శిక్షణ పూర్తి చేసుకొన్న 78మంది యువతకు ఆయన ఆదివారం సర్టిఫికెట్లను అందజేశారు. అరబిందో ఫార్మాఫౌండేషన్ డైరెక్టర్లు కెనిత్యానందరెడ్డి, పి.శరత్‌చంద్రరెడ్డి సారథ్యంలో సెజ్ తీరప్రాంత గ్రామాల్లో విద్య,వైద్య, మౌళిక సదుపాయాలను కల్పనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టం అభినందనీయన్నారు.

తైక్వాండో పోటీలలో అన్నవరం విద్యార్థుల ప్రతిభ

అన్నవరం, డిసెంబరు 31: ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో అన్నవరం సత్యదేవా తైక్వాండో క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కోచ్ కె.వి సత్యనారాయణ తెలిపారు. సీనియర్స్ విభాగంలో హరికిరణ్, వెంకన్నదొర, వంశీ జూనియర్స్ విభాగంలో దుర్గాప్రసాద్‌లు బంగారుపతకాలు సా ధించగా జూనియర్ విభాగంలో తేమాజగన్ సిల్వర్, అజయ్, గణేష్‌లు బ్రాంజ్ మెడల్స్ సాధించారని అన్నారు. మెడల్స్ సాధించి సత్తాచాటిన అన్నవరం విద్యార్థులను కోచ్‌తో పాటుగా కరస్పాండెంట్ కృష్ణవర్మ అభినందించారు.

శ్రీరామ అక్షింతలు పంపిణీ

పిఠాపురం, డిసెంబరు 31: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతల పంపిణీ కార్యక్రమం పిఠాపురంలో ఆదివారం జరిగింది. పిఠాపురం పట్టణంలోని పల్లపువీధి రామకోవెల వద్ద కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రామచంద్రరావు మాట్లాడుతూ జనవరి 1నుంచి 7వ తేదీ వరకూ ఇంటింటికీ వెళ్లి అయోధ్య అక్షింతలు, శ్రీరాముని ఫోటో, ఆహ్వానపత్రం అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండేపూడి శంకరరావు, శ్రీపాద లక్ష్మణరావు, బోనం పరమేశ్వరరావు, రెడ్డిపల్లి కాసులు, నారాయణరెడ్డి, కిరణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లేపల్లిలో బైక్ చోరీ

గండేపల్లి, డిసెంబరు31: మండలంలో మల్లేపల్లిగ్రామ నీలికుండీల తోటలో శనివారం అర్ధరాత్రి అదే కాలనీకి చెందిన అనుకుల దుర్గారావు ఇంటివద్ద పార్కు చేసిన బైక్‌ను గుర్తు తెలియని దుండగలు చోరీ చేశారు. ఇంట్లో ఉన్న సెల్ ఫోన్, నగదు అపహరించారు. ఇటీవల మండలంలో కుప్పాల మణికంఠ, పిల్లా రాజా, జెడ్‌రాగంపేట, తాళ్ళూరు గ్రామాల్లో బైక్‌లు చోరీలకు గురయ్యాయి. రాత్రి పార్కింగ్ చేస్తే ఉదయానికి చోరీ అవుతున్నాయని దీనిపై పోలీసులు బైక్ దొంగలను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు

పోలీస్ గస్తీ నిర్వహిస్తాం : సీఐ

బైక్ దొంగతనాలకు పాల్పడే వారిని త్వరలోనే పట్టుకుంటామని, రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ నిర్వహించి నిఘా పెడతామని సీఐ లక్ష్మణరావు తెలిపారు.

అనపర్తిలో వైసీపీకి భారీషాక్

- రామేశ్వరంలో టీడీపీలోకి భారీ చేరికలు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



రామేశ్వరంలో టీడీపీలో చేరినవారితో టీడీపీ నాయకులు

పెదపూడి, డిసెంబరు 31: అనపర్తి నియోజకవర్గంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది. పెదపూడి మండలం రామేశ్వరంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు జరిగాయి. రామేశ్వరంలో వైసీపీ నాయకుడు, రిటైర్డ్ తహశీల్దారు కోలా సత్యనారాయణ, ఆయన అనుచరులు 300 మంది, మాజీ ఎంపీపీ పేపకాయల సత్యనారాయణ, అచ్యుతాపురత్రయంకు చెందిన భవననిర్మాణ కార్మిక సంఘం నాయకుడు కరెడ్ల కృష్ణార్జున లను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బండారు సత్యానందరావు, చిక్కాల రామచంద్రరావు, టీడీపీ రాష్ట్రకార్యదర్శులు పిల్లి సత్యనారాయణమూర్తి, యర్రా వేణుగోపాలరావు, వాసిరెడ్డి ఏసుదాసు, రాజానగరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి పార్టీ కండువాకప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ టీడీపీలోకి రామేశ్వరం నుంచి చేరికలు రావడం శుభపరిణామం అన్నారు. అనపర్తిలో రామకృష్ణారెడ్డి పోరాట యోధుడని ఆయన గెలుపు ఖాయమనడానికి అనపర్తిలో వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. నల్లమిల్లి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి సమస్యలను ప్రక్కనపెట్టి వ్యక్తిగత పూజలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో టీడీపీ జనసేన కూటమి 160 స్థానాలలో విజయం సాధించడం ఖాయం అన్నారు. రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యమాలు జరుగుతున్నా మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి రాజానగరం టీడీపీ ఇన్‌చార్జి బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ మేనిఫెస్టోను 90శాతం అమలు చేశామని చెబుతున్న వైసీపీ క్షేత్రస్థాయిలో కనీసం 15శాతం కూడా అమలు చేయలేదన్నారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ కేసులకు నెరవకుండా ప్రజా సంక్షేమం కోసం పోరాడే నల్లమిల్లి అందరికీ ఆదర్శమన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఒక్కఛాన్సుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రా వేణుగోపాలరావు, పుట్టా గంగాధరచౌదరి, జుత్తుక సూర్యకుమారి, వాసి రెడ్డి ఏసుదాసు, సతీష్‌రాజు, జుత్తుక కృష్ణ, కొటికల పూడి సత్తిబాబు, అన్నం వెంకన్న, ఎలుగుబంటి బుజ్జి, పబ్బినీడి హేమశంకర్, మహిళా నాయకులు బేరా వేణమ్మ, సిరసపల్లి లక్ష్మి, సుభాషిణి, జనసేన ఎంపీటీసీ మద్దూరి సూరిబాబు పాల్గొన్నారు.

భౌరువాకలో ధ్యానమందిరం ఏర్పాట్లు

ప్రత్తిపాడు, డిసెంబరు31: ప్రత్తిపాడు మండలం భౌరువాక గిరిజన గ్రామంలో ధ్యానమందిరం ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు పిఠాపురం విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీ షా అన్నారు. మండలంలోని భౌరువాక గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉమర్ ఆలీషా ఆధ్వర్యంలో అనేక వైద్య శిబిరాలు, రామాలయ నిర్మాణం, మార్కెట్ ఏర్పాట్లు వంటివి చర్యలు చేపట్టారని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఉమర్‌ఆలీషా సోదరులు మహబూబ్‌పాషా, అహ్మద్ ఆలీషా, కబీర్‌షా, హుస్సేన్‌షా, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న జ్యోతుల నవీన్

జగ్గంపేట, డిసెంబరు 31: జగ్గంపేట మండలం జె. కొత్తూరు దుర్గమ్మ తీర్థం వైభవంగా జరిగింది. శనివారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో జాతర నిర్వహించారు. ఆదివారం దుర్గమ్మ తీర్థం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షుడే జ్యోతుల నవీన్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్తకొండబాబు, ఆలయ కమిటీ చైర్మన్ మడగలపెద్దకాపు,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ చల్లా రామ్మూర్తి, టీడీపీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ చింతల కన్నారావు, త్రిపర్ల శేఖర్, యూనిట్ ఇన్‌చార్జ్ కేసిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ తిరునాళ్లకు పోటెత్తిన భక్తులు

గండేపల్లి, డిసెంబరు 31: కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మురారి గ్రామశివారులో వెలసిన కనకదుర్గమ్మ తిరునాళ్ల ఆది వారం వైభవంగా జరిగాయి. ఈ తిరునాళ్లకు రాష్ట్రంలో పలు జి ల్లాల నుంచి భారీ వాహనాల్లో భక్తులు, వీఐపీలు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి కుటుంబ సమేతగా ఆలయ ప్రాంగణంలో వంటావార్పు చేసుకుని ఆనందంగా గడిపారు. భక్తులతో తిరునాళ్ళ రద్దీగా మారడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా జగ్గంపేట సీఐ లక్ష్మణరావు, ఆధ్వర్యంలో గండేపల్లి ఎస్ఐ రామకృష్ణ, నలుగురు ఎస్ఐలతో కూడిన 50 మంది పోలీస్ సిబ్బందిని తిరునాళ్ళలో బందోబస్తు నిర్వహించారు. ఆలయానికి వెళ్లే రహదారి మట్టి రోడ్డు కావడంతో నామమాత్రంగా వాటరింగ్ చేయడంతో దుమ్ముధూళితో వాహనదారుల కళ్లలో పడి ఇబ్బందులు పడుతున్నారు.

తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి

రౌతులపూడి, డిసెంబరు 31: కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామానికి చెందిన మలిరెడ్డి చిట్టిబాబు (47) తేనెటీగల దాడిలో మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం వరకూ చర్చికి వెళ్లాడు. తరువాత పొలంలోకి వెళ్లగా ఒక్కసారిగా తేనెటీగలు దాడిచేశాయి. హుటాహుటిన రౌతులపూడి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. చిట్టిబాబుకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు, భార్య ఉన్నారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ అబ్దుల్ నబీ తెలిపారు.